



# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి

# కాలజ్ఞానం

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి – కాలజ్ఞానం

అగామి కాలజ్ఞాన కర్త, పురోగామి సమాజ సంస్కర్త అని ప్రఖ్యాతి పొందిన బ్రహ్మంగారి పూర్తి పేరు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి. భవిష్యత్తులో జరగబోయే ప్రమాదాలు, అరాచకాలు, ఉపద్రవాల గురించి తన కాలజ్ఞానంలో సుస్పష్టంగా వివరించి, ప్రజలందరిని సన్మార్గంలో నడువమని బోధించిన మహిమాన్వితుడు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి. ఈయన క్రీస్తు శకం 1608 లో జన్మించాడు. ఆయన కన్నతండ్రి పోతులూరి పరిపూర్ణయాచార్యులు, తల్లి పోతులూరి ప్రకృతాంబ, పెంచిన తండ్రి వీర భోజయాచార్యులు, పెంచిన తల్లి వీరపాపమాంబ. ఆయనకు చిన్న వయస్సులోనే విశేష బ్రహ్మ జ్ఞానం లభించింది. ఎక్కువ ఆత్మచింతన, మితభాషణం అలవడింది. ఆయన వీర భోజయాచార్యులు మరణానంతరం స్వయంగా జ్ఞాన సముపార్జన చేయాలని నిశ్చయించుకున్నారు. తన ఎనిమిదవ ఏట దేశాటన కొరకు తల్లి అనుమతి కోరాడు. పుత్రుని మీద ఉన్న మమకారం కారణంగా ఆమె అనుమతించలేదు. ఆ సందర్భంలో తన తల్లికి సృష్టి క్రమాన్ని వివరించాడు. స్త్రీ పురుషుల సంభోగం పవిత్ర కార్యమని, వంశాభివృద్ధికి దోహదం చేస్తుందని వివరిస్తాడు. శుక్రశోణితంతో స్త్రీ గర్భం ధరించిన ప్రతి నెలలో, కడుపులో శిశువు ప్రాణం పోసే విధానాన్ని కళ్ళకు కట్టినట్టుగా వివరిస్తారు బ్రహ్మం గారు. ఆగామి, ప్రారబ్ధ, సంచిత కర్మ సిద్ధాంతము గురించి వివరిస్తాడు. తల్లికి

మాయ తెరను తొలగిపోతుంది. ఆమెను అనేక విధాలుగా అనునయించి జ్ఞానబోధ చేసి లోక కళ్యాణ నిమిత్తమై దేశాటనకు బయల్దేరతారు బ్రహ్మం గారు. వీరబ్రహ్మేంద్రస్వామి. ఆ సందర్భంలో ఆయన పిండోత్పత్తి, జీవి జన్మ రహస్యాలను తల్లికి బోదించారు. అనుబంధాలు మోక్షప్రాప్తికి ఆటంకమని, వాటిని వదలమని తల్లికి హితవు చెప్పి ఆమె అనుమతి సంపాదించి దేశాటనకు బయలుదేరాడు.

బ్రహ్మంగారు తల్లిని వదిలి పుణ్యక్షేత్రాలు చూసేందుకై తిరుగుతూ బనగానపల్లెకు చేరుతారు. అక్కడ ఒక ఇంటి అరుగు మీద విశ్రమించి అక్కడే నిద్రకు ఉపక్రమించాడు. తెల్లవారిన తరువాత ఇంటి యజమానురాలైన అచ్చమ్మ స్వామిని చూసి  ప్రశ్నిస్తుంది . అతను ఏ దైనా పని కోసం వచ్చానని చెప్పటంతో, ఆమె అతనుకు పశువులను కాచే పనిని అప్పగించింది. ఆ  నిమిత్తం రవ్వలకొండ చేరిన అతను అక్కడి ప్రశాంత వాతావరణంచే ఆకర్షించబడి అక్కడే ఉన్న ఒక గుహను ఆవాసంగా  చేసుకుని కాలజ్ఞానం లిహించడం  మొదలు పెట్టాడు.

కాలజ్ఞానం రచిస్తున్నపుడు  అతను గోవులకు ఒక వలయం గిసి గోవులను దానిని దాట వద్దని ఆజ్ఞాపించడంతో అవి ఆ వలయం దాటకుండా మేత మేస్తూ ఉండేవి . ఒక రోజు అతనును అనుసరిస్తూ వచ్చిన అచ్చమాంబ అతను ఏకాగ్రతగా  వ్రాయడం, పశువుల ప్రవర్తన  గమనించి, అతను ఒక జ్ఞాని అని గ్రహించింది. అచ్చమ్మ అతను చేత సేవలు చేయించుకున్నందుకు మన్నించమని వేడుకుంటుంది *నాకు దూషణ భూషణలు ఒకటేనని నీవు అయినా తల్లి అయినా*

*తనకు ఒకటేనని చెబుతాడు అచ్చమ్మ తనకు జ్ఞానబోధ చేయమని కోరగా, ఆమెకు జ్ఞానబోధ చేసాడు వీరబ్రహ్మేంద్రస్వామి .* ఆ సందర్భంలో అచ్చమ్మ పరబ్రహ్మ గూర్చి ఎన్నో ప్రశ్నలు అడిగింది. వీరబ్రహ్మేంద్ర స్వామి ఆమెకు అనేక ఉపదేసాలిస్తూ నిరాకారుడు, నిర్గుణుడు వర్ణనకు అతీతుడని తెలిపి ఏకాగ్రతతో ధ్యానించమని చెప్పి తరువాత కాలజ్ఞానం గురించి చెప్పాడు. *అతను అచ్చమ్మతో మాట్లాడిన ప్రదేశాన్ని ముచ్చట్ల గుట్ట అని పిలుస్తారు.*

బనగానపల్లె నవాబు బ్రహ్మంగారి గురించి విని అతను నిజంగా మహిమాన్వితుడో కాదోనని స్వయంగా తెలుసుకోవాలని తన వద్దకు పిలిపించాడు. స్వామివారికి ఫలహారాలు తీసుకురమ్మని సేవకుని ఆజ్ఞాపించాడు. ఆపళ్ళెంలోని మాంసాహారం పుష్పాలుగా మారటం అక్కడి వారిని ఆశ్చర్యచకితులను చేసింది. ఈ సంఘటనతో నవాబుకు అతను మహిమలపై విశ్వాసంకుదిరింది నవాబు బ్రహ్మంగారిని పలువిధాల ప్రార్తించాడు. బ్రహ్మంగారు నవాబు సమక్షంలో కొన్ని కాలజ్ఞాన విశేషాలు చెప్పాడు.

ఆ తరువాత బ్రహ్మం గారికి దేశాటన చేయాలని కోరిక కలగటంతో శిష్యులకు నచ్చచెప్పి దేశాటనకు బయలుదేరాడు. ఆసమయంల అనేక ప్రాంతాలలో పర్యటిస్తూ కందిమల్లయ పాలెం చేరుకున్నాడు. అక్కడి వారు అతనును చులకనచేసి మాట్లాడేవారు. అందరి ముందు అమ్మవారి గుడి ముందు నిలబడి ఒక చుట్ట చేత పట్టుకుని అమ్మవారిని ఉద్దేశించి 'పోలేరమ్మా చుట్టకు నిప్పు

పట్టుకునిరా ' అని కోరగానే అదృశ్యరూపంలో అమ్మవారు అతనుకు నిప్పు అందించగా ఊరివారు దిగ్భ్రాంతి చెంది అతనును గౌరవించడం మొదలుపెట్టారు. అతను వారికి ధర్మబోధ చేయడం మొదలు పెట్టారు.

కొంతకాలం తరువాత బ్రహ్మంగారి కందిమల్లయపాలెం విడిచి తిరిగి దేశాటన సాగించాడు. అలా పెద కామెర్ల అనే ఊరు చేరుకుని అక్కడ నివసించసాగారు .ఆ ఊరిలో ఒక భూస్వామి వ్యాధి బారినపడి మరణించగా బ్రహ్మంగారు భూస్వామి శరీరాన్ని తల నుండి పాదం వరకు చేతితో స్పృశించగానే అతను జీవించాడు. అది చూసిన వారంతా బ్రహ్మం గారి పట్ల భక్తి ప్రదర్శించడం మొదలు పెట్టారు. ఊరి ప్రజల కోరికపై అతను వారికి జ్ఞానబోధ చేయడం ప్రారంభించారు. ఆ ఊరిలోని శివకోటాయ్య చార్యులనే విశ్వబ్రాహ్మణుడు ప్రారంభంలో బ్రహ్మంగారిని నమ్మకపోయినా తరువాత నమ్మకం ఏర్పడి తనకుమార్తెను అతనుకు ఇచ్చి వివాహం చేస్తానని కోరాడు.అందుకు బ్రహ్మంగారు అంగీకారం తెలపాడు.వివాహానంతరం కొంతకాలం అతను భార్యతో జీవిస్తూ శిష్యులకు జ్ఞానబోధ చేసాడు. కొంత కాలం తరువాత అతను తిరిగి దేశాటనకు బయలు దేరాడు.

వీరబ్రహ్మేంద్ర స్వామి ముందుగా విజయవాడ కనకదుర్గమ్మను దర్శించి రాజమండ్రి వరంగల్లో పర్యటించి హైదరాబాదు చేరాడు.

హైదరాబాదు నవాబు బ్రహ్మంగారి గురించి తెలుసుకొని, అతను కొరకు కబురు పంపగా బ్రహ్మంగారు నవాబు వద్దకు వెళ్ళాడు. ముందుగా నవాబు అతనుతో 'మీరు జ్ఞాని అయినా.. దైవాంశసంభూతుడుగా నమ్మలేనని, ఏదైనా మహిమ చూపితే విశ్వసించగలను 'అని పలికాడు. బ్రహ్మంగారు వెంటనే ఒక గిన్నెలో నీళ్ళు తెప్పించమని కోరాడు. సేవకుడు తీసుకువచ్చిన నీటితో దీపం వెలిగించాడు. అది చూసిన నవాబు విశ్వాసం కుదిరిందని జ్ఞానబోధ చేయమని కోరాడు. నవాబు కోరికపై బ్రహ్మంగారు జ్ఞానబోధ చేసాడు.

బ్రహ్మంగారు వైదిక మతావలంబీకులైనా కులమతాలకు అతీతంగా వ్యవహరించాడు. స్త్రీల పట్ల ఆదరణను ప్రదర్శిస్తూ తన భావాలను వెలిబుచ్చాడు. అలాగే దూదేకుల కులానికి చెందిన సైదులను తనశిష్యునిగా చేసుకున్నాడు. కనుక సిద్దయ్యగా నామకరణం చేసాడు. "సిద్ధా" అనే మకుటంతో కొన్ని పద్యాలను అసువుగా చెప్పాడు. అనేక విశిష్ట జ్ఞానబోధలు సిద్దయ్యకు ప్రత్యేకంగా చేసాడు.

బ్రహ్మంగారు తనశిష్యుడు సిద్దయ్యకు యోగవిద్య, కుండలినీశక్తి, శరీరంలోని యోగచక్రాల గురించి వివరిస్తూ శరీరం ఒక దేవాలయమని అందులో దేవతలుంటారని కుండలినీ శక్తిని జాగృతం చేయడం ద్వారా వారిని దర్శించవచ్చని వివరిస్తురు కక్కయ్య అనే వ్యక్తి ఇదంతా విన్నాడు. కక్కయ్య శరీరంలోని అద్భుతాలు చూడాలన్న ఆతురతతో ఇంటికి వెళ్ళాడు. ఇంట్లో అతని భార్య

నింద్రించడం చూడగానే ఆమె శరీరంలో దేవతలను చూడాలని ఆమెను ముక్కలుగా నరికి వేశాడు. ఆమెశరీరంలో రక్తమాంసాలు తప్పఏమీ కనిపించకపోవడంతో తనను బ్రహ్మంగారి మాటలు మోసపుచ్చాయని విలపించాడు. ఆ విషయాన్ని తెలుసుకున్న బ్రహ్మం గారు ఆమెను బ్రతికిస్తాడు తాను బ్రహ్మంగారిని పుజిస్తానని కక్కయ్య వేడుకున్నాడు. బ్రహ్మంగారు ఎవరూ 'నన్ను పూజించవద్దు నాశిష్యులెవరూ నన్ను పూజించరు దేవుడిని అన్వేషిస్తారు. అదే అందరికి ఆమోదయోగ్యము నువ్వు కూడా అదే పని చెయ్యి ' అని చెప్పి జ్ఞాన బోధ చేస్తారు .

కర్నూలు జిల్లాలోని పుణ్యక్షేత్ర దర్శనం చేసుకుని నంద్యాల చేరుకుంటారు బ్రహ్మం గారు. అక్కడి విశ్వబ్రాహ్మలు ఆకలిగా ఉందని చెప్పిన బ్రహ్మంగారిని అవమానించాలని పుట్టెడు బియ్యం వండించి భుజించమని చెప్పారు. అతను చిరునవ్వుతో తనచేతిలోని అన్నాన్ని సిద్దయ్యకు అందించగా వండినదంతా ఆరగిస్తాడు సిద్దయ్య . అప్పుడు విశ్వబ్రాహ్మలు తమ తప్పు తెలుసుకొని బ్రహ్మంగారికి పూజలు చేసి తత్వబోధ చేయమని కోరారు. అతను వారికి జ్ఞానబోధ చేసి అక్కడి నుండి బయలుదేరి అహోబిలం చేరారు.

బ్రహ్మం గారు కులాలను రూపుమాపి సమసమాజ నిర్మాణానికి కృషి చేశారు. ఇతను శిష్యులలో ముఖ్యుడైన దూదేకుల సిద్దయ్య దూదేకుల కులానికి, మరొక భక్తుడు మాదిగ కక్కయ్య పంచముడు వీరే ఇందుకు తార్కాణము. ఈ చర్యలను నిరసించిన స్థానికులు బ్రహ్మంగారిని వెలివేశారు. నిప్పు, నీరూ ఇవ్వలేదు. నీటి

అవసరాలు తీర్చుకోవడానికి రాత్రికి రాత్రే తన నివాసములో జింక కొమ్ముతో బావిని త్రవ్వుకున్నారు.

బ్రహ్మంగారి మఠం ఆంధ్రప్రదేశ్ లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలలో ఒకటి. కర్ణాటక, తమిళనాడు లతో పాటు దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఇక్కడికి వస్తుంటారు. బ్రహ్మముగారి నేలమఠము భక్తులను బాగుగ ఆకర్షించుచున్నది. ఇది నవాబుకోట సమీపమున ఉంది. భూమిలోపల నున్న శివాలయమే నేలమఠము. దీనిని గరిమిరెడ్డి అచ్చమ్మగారు కట్టించిరట! పైభాగమును నవాబుగారు నిర్మించిరని తెలియుచున్నది. ఈనేల మఠమున శివలింగమునకు బ్రహ్మముగారి వెండి విగ్రహమును తగిలించిరి.

బ్రహ్మముగారు క్రీ.శ. 1594లో సమాధిలోనికి పోయిరని కొందరు చరిత్రకారుల అభిప్రాయము. 17వ శతాబ్దము ఆరంభమున బ్రహ్మముగారు బ్రతికి యుండిరని విజ్ఞాన సర్వస్వమును బట్టి దెలియుచున్నది. కాని బ్రహ్మముగారు కొన్ని వందల సంవత్సరములు జీవించియుండిరని భక్తుల నమ్మకము.

## కాలజ్ఞాన అంశాలు

- రాజులు తమ ధర్మాన్ని మరచి విందులూ, వినోదాలలో మునిగి ధర్మ భ్రష్టూలౌతారు.
- శాంతమూర్తులకు కూడా కోపం విపరీతంగా వస్తుంది.

- వివిధ వర్ణాల వారు తమ ధర్మం వదిలి ఇతర ధర్మాలను ఆచరించి నాశనం ఔతారు.
- పంటలు సరిగా పండక పాడి పశువులు సరిగా పాలివ్వక భయంకరమైన కరువు సంప్రాప్తిస్తుంది.
- బ్రాహ్మణులు తమ ధర్మాలను వదిలి ఇతర కర్మలను ఆచరించటం వలన దేశం కల్లోలితమౌతుంది.
- చోళమండలం నష్టాలపాలౌతుంది.
- వావి వరసలు గౌరవ మర్యాదలు క్షీణించి తండ్రి కొడుకును కొడుకు తండ్రిని దూషిస్తారు.
- ప్రజలు కొరువులను నోట పెట్టుకుని తిరుగుతారు. కొడలు మండుతాయి.
- జనుల కడుపులో మంటలు పుడతాయి. నోటిలో బొబ్బలు లేస్తాయి. నెత్తురు కక్కుతూ, రోగాల పాలై జనులు మరణిస్తారు. జంతువులూ అలాగే చస్తాయి.
- దుర్మార్గులు రాజులౌతారు. మంచి ప్రవర్తన కలవారు భయంకర కష్టాలపాలై హీనంగా మరణిస్తారు.
- మతకలహాలు పెరిగి ఒకరిని ఒకరు చంపుకుంటారు.
- అడవి మృగాలు గ్రామాలు పట్టణాలలో ప్రవేశించి మానవులను చంపుతాయి.
- నీళ్ళతో దీపాలను వెలిగిస్తారు.
- ఇతర దేశస్తులు భారతదేశాన్ని పాలిస్తారు.
- మాచర్లలో రాజులంతా ఒక స్త్రీ వలన కలహించుకుని మరణిస్తారు.
- పట్టపగలే చుక్కలు కనిపించి కొంతమంది ప్రజల మరణానికి హేతువౌతాయి.

- ఒకరి భార్యను ఒకరు వశపరచుకుంటారు. స్త్రీ పురుషులిర్వురూ కామ పీడితులౌతారు.
- వేంకటేశ్వర క్షేత్రంలో దొంగతనాలు జరుగుతాయి. మహమ్మదీయులు దేవాలయాన్ని దోచుకుంటారు.
- ఐదువేల ఏళ్ళ తరువాత కాశీలో గంగ కనిపింకుండా మాయమై పోతుంది.
- చెన్నకేశవ స్వామి మహిమలు నాశనమౌతాయి.
- కృష్ణానది మధ్య బంగారు తేరు పుడుతుంది. అది చూసినవారికి కండ్లు పోతాయి.
- ప్రపంచంలో పాపుల సంఖ్య పెరిగి పుణ్యాత్ముల సంఖ్య క్షీణిస్తుంది.
- ఐదువేల ఏళ్ళ తరువాత నేను వీరభోగ వసంతరాయలుగా అవతరించి ధ్రార్మాత్ములను కాపాడి పాపాత్ములను శిక్షిస్తాను. నా భక్తులు తిరిగి నన్ను చేరుకుంటారు.
- వెంకటేశ్వరునికి మహమ్మదీయులు కూడా పూజలు చేస్తారు.
- కృష్ణా గోదావరి మధ్య పశువులు కూడి మరణిస్తాయి.
- తూర్పు నుండి పడమరకు ఒక యోజనము ప్రమాణం వెడల్పుగా ఆకాశంలో చెంగావి చీర కట్టినట్లు కనపడుతుంది.
- ఎంతో మందిమార్బలం ఉన్నా రాజులు సర్వనాశనమైపోతారు.గ్రామాలలో చోరులు పెరిగిపోతారు.
- పిడుగులు పడి నదులు ఇంకిపోతాయి.